# నమస్తే తెలంగాణ
DISTRICT SUPPLEMENT

# మహబూబ్‌నగర్
## నారాయణపేట

గురువారం 2 నవంబర్ 2023
THURSDAY, NOVEMBER 2, 2023

MAHABUBNAGAR
NARAYANPET

పేజీలు : 12
PAGES




8

మహబూబ్‌నగర్‌లో విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి శ్రీనివాస్‌గౌడ్, చిత్రంలో మాజీ ఎమ్మెల్యే ఎర్రశేఖర్

# విమర్శిస్తే నాయకులవుతారా?

- తెలంగాణను ఎండబెట్టిన వారికి అవకాశమివ్వాలా?
- రాహుల్.. కుటుంబ పాలన అంటే మీదే..
- రాసిచ్చిన స్క్రిప్ట్ చదివే వారికి ఏం తెలుస్తుంది
- ఎక్సైజ్, క్రీడా శాఖల మంత్రి శ్రీనివాస్‌గౌడ్

నిరంతరం అభివృద్ధికి పాటుపడుతున్న ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి కేటీఆర్‌ను విమర్శిస్తే నాయకులవుతారా అంటూ ఎక్సైజ్, క్రీడా శాఖల మంత్రి శ్రీనివాస్‌గౌడ్ ప్రశ్నించారు. మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే ఎర్రశేఖర్‌తో కలిసి బుధవారం మంత్రి విలేకరులతో మాట్లాడారు. కుటుంబ పాలన గురించి మాట్లాడే అర్హత రాహుల్‌గాంధీకి లేదన్నారు. నెహ్రూ, ఇందిరాగాంధీ, రాజీవ్‌గాంధీ, సోనియాగాంధీ, రాహుల్‌గాంధీ.. ఇలా మీరంతా ఒక్క కుటుంబం కాదా అని పేర్కొన్నారు. తెలంగాణ ఇవ్వడంలో జాప్యం చేసి వందలాది మంది చావులకు కారణమైన కాంగ్రెస్‌కు రాష్ట్రంలో చోటు లేదన్నారు. రాజకీయ ప్రయోజనాల కోసం బీసీ, మైనార్టీలను రెచ్చగొట్టి పబ్బం గడుపుతున్నారన్నారు. డిపాజిట్లు గల్లంతయ్యే మీరు అధికారంలోకి వస్తామని పగటి కలలు కంటున్నారన్నారు. రాహుల్ గాంధీ పొర్లు దండాలు పెట్టినా ప్రజలు నమ్మే స్థితిలో లేరన్నారు. మా నాయకుడు గల్లీలో ఉంటే.. మీ నాయకుడు ఢిల్లీలో ఉంటాడన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ బీఆర్‌ఎస్‌దే హ్యాట్రిక్ విజయమన్నారు.

- మహబూబ్‌నగర్, నవంబర్ 1

మక్తల్ నియోజకవర్గం ప్రగతిలో పరుగులు పెడుతున్నది. రూ.వందల కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టడంతో రూపురేఖలు మారిపోయాయి. వలసలకు నిలయమైన మక్తల్ అభివృద్ధి చేసేందుకు సీఎం కేసీఆర్ సహకారంతో ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి అహర్నిషలు కృషి చేశారు. పెండింగ్ ప్రాజెక్టులను రన్నింగ్‌లోకి తీసుకురాగా సాగునీరు పుష్కలంగా అందడంతో ఎటుచూసినా పచ్చదనమే కనిపిస్తున్నది. రిజర్వాయర్ల కింద నిర్వాసితులైన ప్రజలకు నష్టపరిహారం అందజేశారు. రూ.15 కోట్లతో మున్సిపాలిటీలను సుందరీకరించారు. ప్రతి గ్రామానికి బీటీ, సీసీ రోడ్డు సౌకర్యం కల్పించారు. సబ్‌స్టేషన్లను నిర్మించడంతో కరెంట్ సరఫరాలో ఇబ్బందులు తొలగాయి. దేవరకద్ర-మునీరాబాద్ రైలు మార్గంలో భాగంగా జక్లేర్, మక్తల్, మాగనూర్, కున్సి స్టేషన్లను నిర్మించడంతో రాయిచూర్ నుంచి కాచిగూడకు రైలు ప్రయోజనం చేకూరింది. మక్తల్‌కు డిగ్రీ కళాశాల మంజూరు చేయించారు. రూ.35 కోట్లతో ఏర్పాటు చేయనున్న 150 పడకల దవాఖానకు శంకుస్థాపన చేశారు. రుద్రసముద్రం సమీపంలో రూ.6 కోట్లతో వ్యవసాయ గోదాంలను నిర్మించారు. ఇలా అన్ని వర్గాల ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించడంతో మక్తల్‌లో బీఆర్‌ఎస్ గెలుపు నల్లేరుమీద నడకేనని ప్రజలు చెబుతున్నారు.

- ఊట్కూర్, నవంబర్ 1

# మక్తల్.. ప్రగతి పరుగుల్

- ఫలించిన ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి కృషి
- ఈసారీ 'కారు'దే హవా అంటున్న ప్రజలు

- మారిన నియోజకవర్గ రూపురేఖలు
- రూ.వందల కోట్లతో అభివృద్ధి పనులు
- విద్య, వైద్య రంగాలకు సర్కారు పెద్దపీట
- 150 పడకల దవాఖానకు శ్రీకారం

4



పరవళ్లు తొక్కుతున్న చిట్టెం నర్సిరెడ్డి రిజర్వాయర్ (ఫైల్)

మాట్లాడుతున్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి



# పని జరగలేదనిపిస్తే ఓటెయ్యొద్దు..

- సీఎం కేసీఆర్ హయాంలో ఎంతో ప్రగతి సాధించాం
- స్వర్ణకారులకు అండగా ఉంటా
- జడ్చర్ల ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

వివరాలు 8లో..

# బీఆర్‌ఎస్‌తోనే ప్రతి ఇంటికీ లబ్ధి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి

- అన్ని వర్గాల సంక్షేమానికి ముఖ్యమంత్రి కృషి
- ప్రతి ఒక్కరూ మద్దతుగా నిలవాలి
- ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి

8



ప్రజలకు అభివాదం చేస్తున్న ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి

- ముచ్చటగా మూడోసారి విజయం తమదే..
- అధికారంలోకి వచ్చిన వెంటనే మ్యానిఫెస్టో అమలు
- దేవరకద్ర ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి

8

# ప్రజలంతా సీఎం కేసీఆర్ వైపే..



ప్రచారంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డి

# కాంగ్రెస్‌ను నమ్మితే ఆగమే..

- సాధ్యం కాని ఆరు గ్యారెంటీలతో ఓట్లు దండుకునే యత్నం
- బీఆర్‌ఎస్‌తోనే హామీలు నెరవేరుతాయి..
- నారాయణపేట ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డి

8